సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,5 నవంబర్ 2024



## ఉండ్రాజవరం మండలం తాడిపర్రులో విషాద ఘటన ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రశాంతి



**ఉండ్రాజవరం, మేజర్ న్యూస్ :** ఇష్టానుసారంగా , ప్రమాదకర స్థాయిలో ఫ్లెక్సీ లు ఏర్పాటు చెయ్యవద్దనీ, కొద్దిపాటి నిర్లక్ష్యం కారణంగా విలువైన ప్రాణాలు కోల్పోవడం బాధాకరం అని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. సోమవారం ఉండ్రాజవరం మండలం తాడిపర్రు గ్రామంలో కలెక్టరు, ఆర్డీఓ , పోలీసు అధికారులు, ఇతర అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి గ్రామస్థులతో ముఖా ముఖి సంభాషించి పరిస్థితిని తెలుసుకోవడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఘటన నేపథ్యంలో తీవ్ర విచారం వ్యక్తం చేయడంతో పాటు మృతుల కుటుంబాలకు ఐదు లక్షలు చొప్పున పరిహారం ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఉండ్రాజవరం మండలం తాడిపర్రు గ్రామంలో సర్దార్ పాపన్న విగ్రహావిష్కరణ సందర్భంగా ఫ్లెక్సీలు కడుతుండగా సోమవారం తెల్లవారుజామున కరెంట్ షాక్‌కు గురై మృతి చెందిన ఘటన తీవ్ర ద్రిగ్బాంతి కలుగ చేసిందనీ పేర్కొన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి కందుల దుర్గేష్ క్షేత్ర స్థాయిలో పర్యటించి అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. ఫ్లెక్సీ లను ఏర్పాటు చేసే క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. భారీ ఫ్లెక్సీల ఏర్పాటు చేయరాదని , అటువంటి వాటిని తక్షణం తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు ప్రజలు కూడా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. తాడిపర్రులో జరిగిన విషాద ఘటన ఒక గుణపాఠం గా నిలవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. సర్దార్ పాపన్న విగ్రహావిష్కరణకు ఫ్లెక్సీలు కడుతుండగా ఐదుగురు యువకులు విద్యుత్ ఘతానికి గురి అయ్యారనీ, వీరిలో బొల్లా వీర్రాజు(26), మారిశెట్టి మణికంఠ (28), పామర్తి నాగేంద్ర (23), కాసగాని కృష్ణ(20) మరణించగా, కోమటి అనంతరావు(38)అనేవ్యక్తికి చికిత్స అందజేస్తున్నట్లు తహసిల్దార్ ప్రసాద్ వివరించారు. కలెక్టరు వెంట ఆర్డీవో రాణి సుస్మిత, డిఎస్పీ జి.దేవకుమార్, తహసిల్దార్ పీఎన్డి ప్రసాద్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి

# ప్రత్యేక ఏరియా డవలప్‌మెంట్ ఏజెన్సీ

**- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**




**ఉమ్మడి గోదావరిజిల్లాల సూర్యబ్యూరో :** పిఠాపురం నియోజకవర్గం సమగ్రఅభివృద్ధికి ప్రత్యేక ఏరియా డవలప్‌మెంట్ ఏజెన్సీని ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తెలియజేశారు. ఆయన సోమవారం పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలు, పిఠాపురం, పి.వెంకటాపురం, యు.కొత్తపల్లిలలో విస్తృతంగా పర్యటించి పలు ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పర్యటనలో తొలుత ఆయన గొల్లప్రోలు చేరుకుని జడ్పి బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పాల్గొన్నారు. బాలుర పాఠశాలలో 30వేల రూపాయలతో ఏర్పాటు చేసిన సైన్స్ లాబ్‌ను ప్రారంభించి,10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాల్లో సైన్స్ లాబ్‌లు, క్రీడా స్థలాలు, సురక్షితమైన త్రాగునీరు, మరుగుదొడ్లు, సౌకర్యవంతమైన తరగతి గదులు కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత నిస్తున్నామని ఆయన తెలియజేశారు. అకడమిక్స్, స్పోర్ట్స్, సైన్స్ అండ్ టెక్నాలజీలలో పిఠాపురం నియోజకవర్గం స్కూళ్లు దేశంలో నెంబర్ వన్‌గా నిలవాలని, అందుకు అవసరమైన అన్ని వసతులు తాను కల్పిస్తానని తెలియజేశారు. అనంతరం ఉపముఖ్యమంత్రి పాఠశాల ఆవరణలో అలిమ్‌కో సహకారంతో దివ్యాంగులకు ఉపకరణాలు, ట్రైసైకిళ్లను పంపిణీ చేశారు. అలాగే పాఠశాల ఆవరణలో గొల్లప్రోలు మండలంపరిధిలో నిర్వహించిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, మంజూరుచేసిన పనులకు శంకుస్థాపనకుఏర్పాటు చేసిన శిలాఫలాకాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా నిర్వహించిన బహిరంగసభలో ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ పిఠాపురం నియోజకవర్గంలో గడచిన 5నెలలకాలంలో అమలుచేసిన చేయనున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. పిఠాపురంలోని కమ్యునిటీ హెల్త్‌సెంటర్ (సి.హెచ్.సి.)లో వైద్యసేవలు, సదుపాయాలను మెరుగుపరచేందుకు సివిల్ అసిస్టెంట్ సర్జన్, మెడికల్ ఆఫీసర్‌లను,ముగ్గురు స్టాఫ్ నర్సులను, ఒక జనరల్ డ్యూటీ అటెండెంట్‌ను నియమించి, ఎక్స్ రే యూనిట్‌ను పునరుద్ధరించామన్నారు.

- మిగతా 2 లో..











### రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుంది

**- కాపవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి దుర్గేష్**



**పెరవలి, మేజర్ న్యూస్ :** తమ ప్రభుత్వం రైతులకు మెరుగైన సేవలు అందిస్తుందని గత ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల పేరుతో రైతన్నలను మోసం చేసిందని ఆంధ్రప్రదేశ్ పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నవంబర్ 4వ తేదీ సోమవారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కాపవరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ తనకు అత్యధిక మెజార్టీ ఇచ్చిన కాపవరం గ్రామం అంటే తనకు ఎంతో అభిమానమని అందుచేత ఎంత పని ఒత్తిడిలో ఉన్న తాను ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాని ప్రారంభించడానికి వచ్చాననిఆయన అన్నారు. పెరవలి మండలంలో 14 పిఎసిఎస్‌లు ఉన్నాయని 9 రైస్ మిల్లులను అందుబాటులోకి తెచ్చామని, 7,600 హెక్టార్లకు పైగా వరి పండిస్తున్న ధాన్యం రైతులకు మూడు గంటల లోపు అన్లోడ్ అయ్యే విధంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని మంత్రి దుర్గేష్ అన్నారు. గతంలో ఆరు నెలలకు సంవత్సరానికి ధాన్యం రైతులకు డబ్బులు వచ్చేవని తమ ప్రభుత్వం లో కొనుగోలు చేసిన 48 గంటల్లోపు రైతులకు అకౌంట్లోకి సొమ్ము వచ్చేలాగా ఏర్పాటు చేస్తామన్నారు. ఈసారి నచ్చిన మిల్లుకు రైతు వెళ్లే అవకాశం కల్పించామని అన్నారు. మాయిశ్చరైజేషన్ నిబంధనను కొద్ది ఇంచు మించులో అమలు చేయాలని మెల్లర్స్ను అధికారులను కోరారు. ధాన్యం మద్దతు ధర రూ 2320 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. నల్లకుల వెంకటేశ్వరరావు అనే రైతు లోడింగ్ టైం పై అధికారులు స్పందించడం లేదని రైతుల ఫోన్లు లిఫ్ట్ చేయటం లేదని మంత్రిదృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి వెంటనే స్పందిస్తూ ఎంతో అవసరం ఉంటే గానీ రైతులు అధికారులకు ఫోన్ చేయరని అందువలన రైతులు ఫోన్ చేసినప్పుడు అధికారులు వెంటనే స్పందించి వారికి సహాయ పడాలని కోరారు. సభకు హాజరైన కాపురం గ్రామస్తులు తమ గ్రామంలోని సమస్యలు మంత్రికి మొరపెట్టుకున్నారు గ్యాస్ వినియోగదారులు తమ వద్ద గ్యాస్ సిలిండర్ ఒక్కొక్కటికీ 67 రూపాయలు లంచం రూపంలో పెరవలి గ్యాస్ ఏజెన్సీ వారు వసూలు చేస్తున్నారని మంత్రికి మొరపెట్టుకున్నారు. అదేవిధంగా కొద్ది మంది రైతులు తణుకు నుండి కాపు వారానికి లింకు రోడ్డు మంజూరు చేయమని కోరారు. వీటిపై స్పందించిన మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ సమస్యలన్నీ ఒక్కొక్కటిగా తీరుస్తామని హామీ ఇచ్చారు.

### వివిధ శాఖల పథకలు అమలు తీరుపై స్పష్టతతో ప్రజెంటేషన్ సిద్ధం చేయాలి

**- జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** జిల్లా సమీక్ష మండలి సమావేశానికి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా వివిధ శాఖలు ఆయా శాఖల కార్యకలాపాలు మరియు సంబంధిత పథకాలు అమలు తీరుపై నివేదికలు స్పష్టతతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కొరకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికా రులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీక్ష మండలి సమావేశ నిర్వహణపై ముందస్తు సమీక్ష జిల్లా కలెక్టర్ నిర్వహించారు. తొలుతగా జలవనుల శాఖ కార్యక్రమాలపై సమీక్షించి ఖరీఫ్ రబీ సీజన్లో సాగునీరు పంపిణీ మరమ్మత్తు పనులు ఆపరేషన్ నిర్వహణ నిధులు వినియోగం, పంట కాలువలు, డ్రైనేజీల్లో పూడికతీత పనుల నిర్వహణ వాటి గూర్చి సమీక్షించారు. అనంతరం వ్యవసాయ శాఖ రెండు సీజన్లలో సాగు విస్తీర్ణం, విత్తనాలు, ఎరువులు సరఫరా సీసీఆర్సీ కార్డులు జారీ, పంట రుణాలు కల్పన వంటి కార్యకలాపాలపై నియోజ కవర్గాల వారీగా నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉద్యాన శాఖ ద్వారా మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ హార్టికల్చర్ మరియు రాష్ట్రీయ కృషి వికాస యోజన, వంటి అభివృద్ధి పథక అంశాలు వాటి ద్వారా కల్పించే రాయి తీలపై నివేదికలను రూపొందించాలన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా మెరు గైన ప్రయోజనాలు పొందే విధంగా చర్యలు గైకొన డంతోపాటు 15% వృద్ధి రేటు సాధన వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. గనులు భూగర్భ శాఖ కార్యక్ర మాలపై సమీక్షించి ఉచిత ఇసుక పాలసీ 2024 విధివిధానాలు ప్రస్తుతం సవరించిన ఉచిత ఇసుక పాలసీ ద్వారా ఇసుక సరఫరా కొరకు తీసుకుంటున్న చర్యలు, అందుబాటులో ఉన్న ఇసుక రీచులు సీఆర్జెడ్ పరిధి వంటి అంశాలపై మ్యాప్లతో సహా నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. మాన్యువల్ సెమీ మెకనైజ్డ్ రీచుల వివరాలతో అలాగే సిబ్బంది వివరాలను తెలుపుతూ నివేదికలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కొరకు సిద్ధపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, జల వనరుల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ బి.శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి.బోసుబాబు, జిల్లా ఉద్యాన అధికారి బి.వి.రమణ, గనుల భూగర్భ శాఖ రియాల్టీ ఇన్స్పెక్టర్ టి.సుజాత, జిఎస్‌డబ్ల్యూఎస్ కోఆర్డినేటర్ సువిజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను సత్వరం పరిష్కరించాలి

**- దయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించిన కమిషనర్ భావన**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** దయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన దయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు 15 మంది ఫోన్ చేసి తమ సమస్యలను ఆధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని.. పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.

టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా పలు సమస్యలపై సుమారు 30 వరకు అర్జీలు అందాయి. పలువురు కాంట్రాక్టర్లు కూడా నేరుగా కమిషనర్‌కు బిల్లుల చెల్లింపు విషయమై అర్జీలు అందజేశారు. వాటిపై కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ మనోహర్, ఎంహెచ్ డాక్టర్ పృధ్వీచరణ్, మేనేజర్ శిరీష్, టీపీఆర్వో శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## కడియంలో జరిగిన అత్యాచార ఘటనపై విచారం వ్యక్తం చేసిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

- మృతి చెందిన మహిళ కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చిన మంత్రి దుర్గేష్
- అరెస్ట్ అయిన నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించిన మంత్రి దుర్గేష్
- త్వరితగతిన కేసును పరిష్కరించిన పోలీసులను అభినందించిన మంత్రి కందుల దుర్గేష్



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** రాజమండ్రీ రూరల్ కడియంలోని ఓనర్సరీలో పనిచేస్తున్న వివాహిత మహిళపై గంజాయి మత్తులో కొందరు యువకులు అత్యాచారం చేయడం శోచనీయమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కడియం మండలం బూరిలంక గ్రామంలో మృతి చెందిన మహిళ కుటుంబాన్ని మంత్రి దుర్గేష్ పరామర్శించారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకుంటామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. కుటుంబానికి రక్షణగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. మహిళ మృతికి కారణమైన నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి దుర్గేష్ డిఎస్పీ భవ్య కిషోర్‌ను ఆదేశించారు. ఈసందర్భంగా మంత్రికందుల దుర్గేష్ మాట్లాడుతూ బతుకుదెరువుకోసం పొట్ట చేతపట్టుకుని వచ్చిన అమాయకురాలిని కొందరు దుర్మార్గులు దారుణంగా హత్యాచారం చేసి హతమార్చడం క్షమించరాని నేరం అన్నారు. ఉపాధి కోసం వచ్చిన మహిళ కుటుంబం కొంతకాలంగా తూర్పుగోదావరి జిల్లా కడియంలో నివాసం ఉంటోందని ఈ ఘటనతో ఆ కుటుంబం రోడ్డున పడిందని మంత్రి పేర్కొన్నారు. స్థానిక శాసన సభ్యులు, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఇతరఅధికారులు, స్థానికుల సమాచారంతో విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టి త్వరితగతిన నిందితులను పట్టుకోవడం అభినందనీయమన్నారు. ఈతరహాఘటనలుసభ్యసమాజం తలదించుకునేవన్నారు.. ప్రశాంతమైన కడియం నర్సరీ ప్రాంతంలో ఇలాంటి దుర్ఘటనలు జరగడం బాధాకరమని మంత్రి దుర్గేష్ అన్నారు. గత ప్రభుత్వంలో గంజాయి మత్తులో చెలరేగిన అవశేషాలు మిగిలిపోయిన అనడానికి ఈ ఘటన నిదర్శనం అన్నారు.. గంజాయి సాగు మీద వాడకం మీద ఉక్కు పాదం మోపాలని పోలీసులకు సూచించారు.. గంజాయి మూలాలనుపూర్తిగానిర్మూలించాలని, ఆకృత్యాలు అరికట్టాలని పోలీసులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతరం నిఘా ఉంచాలని మంత్రి సూచించారు. గంజాయి మాదకద్రవ్యాలు అరికట్టేందుకు దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు వెళ్లాల్సినఅవసరంఉందనిమంత్రి అభిప్రాయ పడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈఅంశంపై ప్రత్యేకదృష్టిసారించారని మంత్రిదుర్గేష్ వెల్లడించారు. మద్యం తాగారని గుర్తించేందుకు బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ చేసినట్టుగా, గంజాయి స్వీకరించిన వారిని గుర్తించేలా పరీక్షలు స్పాట్లో చేయాలన్నారు. కఠినమైన శిక్షలు అమలు చేసి గంజాయి వాడకాన్ని పూర్తిగా అరికట్టాలన్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన కార్యాచరణ రూపొందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. మంత్రి వెంట డిఎస్పీ భవ్య కిషోర్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## తాడిపర్రు ఘటనపై ఎంపీ పురందేశ్వరి దిగ్భ్రాంతి

**- ఆస్ట్రేలియా నుంచి ఫోన్ ద్వారా సోమవారం ఉదయం సందేశం పంపిన ఎంపీ**



**ఉండ్రాజవరం,మేజర్‌న్యూస్ :** నిడదవోలు నియోజక వర్గం ఉండ్రాజవరం మండలం తాడిపర్రులో నలుగురు యువకులు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ సందర్భంగా సోమవారం తెల్లవారుజామున ఫ్లెక్సీ కడుతూ బొల్ల వీర్రాజు (27), కాసగాని కృష్ణ(27), మారిశెట్టి మణికంఠ(29), పామర్తి నాగరాజు(26) కరెంట్ షాక్‌తో మృతి చెందడం పట్ల ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌కి హాజరైన ఆమె తాడిపర్రు దుర్ఘటన గురించి తెలుసుకుని విచారం వ్యక్తం చేసారు అధికారులతో మాట్లాడి విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన కోమటి అనంతరావు(39) కు మెరుగైన వైద్యం అందించాలని ఎంపీ పురందేశ్వరి సూచించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఆమె పేర్కొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
మంగళవారం,
5 నవంబర్ 2024


## పెద్దాపురంలో డెకాయ్ ఆపరేషన్



– పాల్గొన్న అడిషనల్ డిప్యూటీ డిఎం & హెచ్ఓ

**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా డిప్యూటీ డిఎం & హెచ్ఓ పి.సరిత ఆధ్వర్యంలో పెద్దాపురంలో శ్రీ శ్రీదేవి హాస్పటల్, కృష్ణ రికాన్ స్కాన్ డయాగ్నోస్టిక్స్, శ్రీ విజయలక్ష్మీ హాస్పటల్, శ్రీ శ్రీనివాస హాస్పటల్‌లలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీలతో పాటు స్కానింగ్ సెంటర్లు ఇన్‌స్పెక్షన్, మరియు డెకాయ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డిప్యూటీ డిఎం & హెచ్ఓ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రైవేట్ హాస్పటల్స్ నిర్వహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డా.ఎల్.అనూషరాయ్, డా.ఎన్.నిహారిక, మరియు సిబ్బంది, ఆయా హాస్పటల్స్ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 9 అర్జీలు



**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 9 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావు తెలిపారు. ఆ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఏఓ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైథిలి, మున్సిపల్ సిబ్బంది దవులూరి రాజారావు,హౌసింగ్ ఏఇ రవిశంకర్, తూనికలు కొలతలు శాఖ ఇన్‌స్పెక్టర్ మోహన్, హెచ్‌డబ్ల్యూలు విశాలాక్షి, రమేష్,డివిజన్‌లోని వివిధశాఖల డివిజన్ స్థాయి అధికారులు, దయానందరాజు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# రు 30 లక్షల రూపాయలతో గౌతమి గ్రంథాలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

– జండా పంజా రోడ్డులో ఆధునీకరించిన మద్దూరి అన్నపూర్ణయ్య పార్కును ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు
– మెయిన్ రోడ్డులో ట్రాఫిక్ సమస్య, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ సమస్యల పరిష్కారం పరిష్కరించే దిశగా చర్యలు
– సిటీ శాసనసభ్యుల ఆదిరెడ్డి వాసు

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ఎంతో చారిత్రాత్మక చరిత్ర కలిగిన నగరంలోని గౌతమి గ్రంథాలయానికి నేడు రు. 30 లక్షల రూపాయల నిధులతో గ్రంథాలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం ఎంతోసంతోషంగా ఉందని సిటీశాసనసభ్యులు ఆదిరెడ్డివాసు పేర్కొన్నారు. సోమవారంఉదయం నగరంలో రు.30లక్షల రూపాయల తో చేపట్టనున్న గౌతమీ గ్రంథాలయ ఆధునికరణ పనులకు శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు స్థానిక నాయకుల అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ గౌతమి గ్రంథాలయంఎంతో చారిత్రాత్మక చరిత్ర కలిగి ఉన్నదని, గ్రంథాలయానికి ప్రతినిత్యం పాఠకులు వస్తున్నారని ఆయన అన్నారు.గ్రంథాలయంలో పాఠకులు చదువుకు నేందుకు గాను వారికి మంచి పుస్తకాలు, కంప్యూటర్ వంటి సౌకర్యాలు కల్పించే దిశగా గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. గ్రంథాలయంను రాజమహేంద్రవరం పట్టణాభివృద్ధి సంస్థ ద్వారా ఆధునీకరణ పనులను చేపట్టి త్వరలో పూర్తి చేస్తామని ఆయన అన్నారు. గ్రంథాలయ శంకుస్థాపన కార్యక్రమంలో లైబ్రరీ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ ఏ నారాయణ రావు, గ్రంథాలయ సిబ్బంది జి శ్రీదేవి, కమలాదేవి ఉన్నారు. అనంతరం జండా పంజా రోడ్డులో ఆధునీకరించిన మద్దూరి అన్నపూర్ణయ్య పార్కును స్థానిక నాయకులతో కలిసి శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ నగరవాసులు ప్రతినిత్యం ఉదయం నుంచే



వాకింగ్, వ్యాయామం కొరకు సందర్శకులు రావటం జరుగుతున్నదని ఆయన అన్నారు. పార్కులో ఆహ్లాదకరం వాతావరణం సందర్శకులను మరింత ఆసక్తిగా సందర్శిస్తారని ఆయన అన్నారు. ఇందుకుగాను పార్కును ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన అన్నారు.పార్కులోని మొక్కలు, చెట్లను జాగ్రత్తగా పెంచి, చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రం గా ఉంచుకోవాలని శాసనసభ్యులు సూచించారు.అనంతరం మెయిన్ రోడ్డులో ట్రాఫిక్ సమస్య, ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్ సమస్యల పరిష్కారం కోసం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు,పోలీసులు, ఎపి ఈపిడిసిఎల్ అధికారులతో కలిసి మెయిన్ రోడ్డును పరిశీలించారు. మెయిన్ రోడ్డు బజార్ నందు ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్ ఎత్తు తక్కువలో ఉంచినందునరోడ్డు వెంట వెళ్లే బాటసారులు, వాహనచోదకులు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రమాదంలో జరిగే అవకాశం ఉన్నదని శాసనసభ్యులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. శాసనసభ్యులు స్పందిస్తూ తక్షణమే ట్రాన్స్ఫార్మర్ ఎత్తుగా ఏర్పాటు చేయవలసినదిగా విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. నిత్యం రద్దీగా ఉండే ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేందుకు ప్రణాళికలను తయారు చేయవలసినదిగా పోలీస్ వారికి శాసన సభ్యులుతగు సూచనలు చేశారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్‌కు 290 అర్జీలు



కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ.సత్యనారాయణ, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జె.సత్యవతి, పౌరసరఫరాల శాఖ అధికారి ఎంవీ.ప్రసాద్, బీసీ సంక్షేమ అధికారి ఎం.లల్లి, ఇతర అధికారులు హాజరై, ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం-290అర్జీలు అందాయి. ఈ సందర్భంగా డీఆర్వో జె.వెంకటరావు మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివిధ శాఖలకు అందిన వినతులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, గడువులోపు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు బ్యాచులుగా జిల్లాస్థాయి టివోటి శిక్షణలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం, రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్అభియాన్‌నిధులతో,ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర గ్రామీణాభి వృద్ధి మరియు పంచాయతీ రాజ్ శిక్షణా సంస్థ అధ్వర్యంలో, జిల్లా పంచాయతి వనరుల కేంద్రం, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ అద్వర్యంలో ప్రజా ప్రణాళికా ప్రచారం (2024– 25) ద్వారా పంచాయతీ అభివృద్ధి ప్రణాళికా జిపిడిపి/బిపిడిపి/డిపిడిపి (2025–26) తయారీ ప్రక్రియ కు సంబంధించిన జిల్లా స్థాయి టివోటి శిక్షణలు జిల్లా పంచాయతీ వనరుల కేంద్రాలలో సి.యి.ఓ.జిల్లా పరిషత్, డి.పి.ఆర్.సి. ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్, డి.పి.ఓ. అధ్వర్యంలో ఈ నెల 4వ తేదీ నుండి 5వ తేదీ వరకు మరియు 6వ తేదీ నుండి 7వ తేదీ వరకు రెండు బ్యాచులుగా జిల్లాలలో జరగబోతున్నవని ప్రిన్సిపల్, జిల్లా పంచాయతి వనరుల కేంద్రం, కాకినాడ, వి.వి.వి.యస్.లక్ష్మణ్‌రావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

అందులో భాగంగా టివోటి శిక్షణలు నిర్వహించుటకు ఏర్పాట్లు చేయటమైనది. ప్రస్తుతం జరగబోయే రెండు బ్యాచల ద్వారా జిల్లా స్థాయి అధికారులు మరియు టివోటి లుగా అందరు ఎంపిడివోలు, అందరు ఈవోపిఆర్ఆర్‌డిలు మరియు ప్రతి మండలం నుండి ఇద్దరు పంచాయితీ కార్యదర్శులు, ఒకరు కంప్యూటర్ ఆపరేటర్ మరియు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు హాజరయ్యి ఈ శిక్షణ పొంది, తదుపరి ఈ నెల 12వ తేదీ నుండి 16వ తేదీ వరకు మండలాలలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు, లైన్ డిపార్ట్మెంట్ ఉద్యోగులకు శిక్షణ ఇస్తారన్నారు. ఈ శిక్షణలు ద్వారా క్షేత్రస్థాయి వరకు సరైన అవగాహన లభిస్తేనే, రాబోయే సంవత్సరపు ప్రణాళిక సక్రమంగా తయారుచేయటం మరియు అమలుచేయటం జరుగుతుంది. లేకుంటే కేంద్ర ఆర్థిక సంఘం నుండి రావలసిన నిధుల విషయంలో మనం వెనకబడే ప్రమాదం వుంది. అందుకొరకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్లాన్ తయారీ, అమలు మరియు ఆడిట్ ల ప్రాధాన్యతపరంగా ఇవ్వటం జరుగుతుందన్నారు. వీటిని పూర్తిస్థాయిలో పర్యవేక్షించేందుకు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శిక్షణా సంస్థకు చెందిన అధికారులు, ప్రిన్సిపల్, విస్తరణ శిక్షణా కేంద్రం, సామర్లకోట వారు అబ్జర్వర్స్‌గా ఈ శిక్షణలకు హాజరయ్యి పర్యవేక్షిస్తారన్నారు. ఈ శిక్షణలు ముఖ్యంగా గ్రామ, మండల, జిల్లా పరిషత్ స్థాయిలోని పంచాయితీలు 2025–26 సంవత్సరానికి తయారుచేయవలసిన ప్రణాళికలను సమర్ధవంతగా తయారుచేసి, తద్వారా పంచాయితీల అభివృద్ధికి కావలసిన నిధుల విడుదలలో సమస్యలు రాకుండా చూసుకునే విధంగా అవగాహన సాధించుటకు తోడ్పడే విధంగా నిర్వహించబడతాయి అని ప్రిన్సిపల్, జిల్లా పంచాయతి వనరుల కేంద్రం, కాకినాడ, వి.వి.వి.యస్.లక్ష్మణ్‌రావు తెలియచేసినారు.

## కలెక్టరేట్ వద్ద దూసర్లపూడి రమణరాజు నిరాహార దీక్ష




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా కలెక్టరేట్ వద్ద ప్రముఖ సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు సోమవారం సాయంత్రం 5గంటలకు నిరాహార దీక్ష చేపట్టారు. కాకినాడలో 14ఏళ్లుగా పెండింగ్ వున్న 8 గ్రామాల విలీనం పూర్తి చేసి సత్వరమే 5 నెలల్లోగా కార్పోరేషన్ ఎన్నికలు పూర్తి చేయాలని, 2025–26 ఆర్థిక సంఘం నిధులు తీసుకురావాలని, ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. రెండేళ్లుగా ఎన్నికలు లేక నగరానికి రావాల్సిన రూ.20 కోట్ల ఆర్థిక సంఘం నిధులు రాలేదన్నారు. విలీన గ్రామాల తాత్సారం వలన గతంలో 2010 నుండి 2016 వరకు ఎన్నికలు జరగక రూ.60కోట్ల ఆర్థిక సంఘం నిధులు వెనక్కి పోయాయన్నారు. తూరంగి, ఇంద్రపాలెం, చీడిగ, రమణయ్యపేట, వాకలపూడి, వలసపాకల, స్వామి నగరం, టీచర్స్ కాలనీ గ్రామాలకు ఎన్నికలు జరగక 140 కోట్ల రూపాయల నిధులు వెనక్కిపోయాయన్నారు. జమిలీ ఎన్నికల బిల్లు తీసుకువస్తున్న తరుణంలో తక్షణమే విలీన గ్రామాల పెండింగ్ పూర్తి చేసి ఎన్నికలు నిర్వహించకుంటే మరో మూడున్నర ఏళ్ల పాటు ఆర్థిక సంఘం నిధులు తీసుకురావడం సాధ్యం కాదన్నారు. అసెంబ్లీ సమావేశాలకు ముందుగా ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. జిల్లా మంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వచ్చినందున స్పందించాలని కోరారు. అప్పటివరకు నిరాహార దీక్ష కొనసాగుతుందని తెలిపారు.

## ర్యాలిలో నాలుగు కాసులు బంగారం చోరీ

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ర్యాలి గ్రామంలో రెండు లక్షల రూపాయలు విలువ చేసే 4 కాసుల బంగారం చోరీ అయ్యింది. గ్రామానికి చెందిన బొచ్చుల నారాయణరావు పచ్చళ్ల వ్యాపారం చేసుకుని జీవనోపాది పొందుతూ ఉంటాడు. గత నెల 11న మధ్యాహ్నం 12 గంటల సమయంలో అయ్యప్ప స్వామి భోజనానికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి ఎవరో గుర్తుతెలియని చోరులు ఇంటి తలుపులు తెరిచి, బీరువాలో ఉన్న నాలుగు కాసులు బంగారం చోరీ చేసారు. చోరీ సంఘటనపై బొచ్చుల లక్ష్మీ దుర్గ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎసై ఎస్.రాము తెలిపారు.

## డ్రెజ్జర్ సహాయంతో ఇసుక తరలింపు

– డ్రెజ్జర్, జెసిబిలను సీజ్ చేసిన అధికారులు



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక కొంతమంది అక్రమ మార్గంలో తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు చెప్పిననూ వినకుండా పి.గన్నవరం మండలం ఊడిమూడి లంకలో డ్రెజ్జర్ సహాయంతో ఇసుకను తరలిస్తున్నారు. గత ప్రభుత్వ హయామంలో కూడా డ్రెజ్జర్ సహాయంతో ఇసుక తీయడానికి అనుమతులు లేవు. అటువంటిది కూటమి ప్రభుత్వం హయామంలో నాయకులు అధికారులు అక్రమ ఇసుక తీసుకుని వెళ్ళితే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపినా కూడా తెగించి ఇసుకను పట్టుకు వెళ్తున్నారంటే వీరి వెనుక నాయకుల హస్తం ఉంటుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదే విషయమై పి.గన్నవరం తహసీల్దార్ వారిని వివరణ అడుగగా ప్రస్తుతం పి.గన్నవరం మండలంలో ఉచిత ఇసుకకు అనుమతులు ఇంకా రాలేదని, ఎవరైనా అక్రమముగా ఇసుకను తరలిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ,అలాగే ఊడిమూడిలంకలో అక్రమంగా ఇసుక తీస్తున్న డ్రెజ్జర్ ను మరియు జెసిబి లు సీజ్ చేసామని తహసీల్దార్ పల్లవి తెలిపారు.

## నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ఏరియా డవలప్‌మెంట్ ఏజెన్సీ

1పేజి తరువాయి

గొల్లప్రోలు మండలంలో గొల్లప్రోలు డంపింగ్ యార్డు సమస్య శాశ్వత పరిష్కారం కోసం భూ సేకరణకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించాం.ఈలోపుతక్షణతాత్కాలిక పరిష్కారంగా 0.25 ఎకర విస్తీర్ణంలో డంపింగ్ యార్డ్‌ను చక్కదిద్ది, చెత్తతో మూసుకుపోయిన ప్రభుత్వ వైద్యశాలకు,ఎస్సి స్మశానవాటికకు వెళ్లేదారినితిరిగి వినియోగానికి వీలుగా మార్చాం అన్నారు. తాటిపర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు పదవతరగతి పరీక్షలు రాసేందుకు 15కిలోమీటర్ల దూరంలో ఉన్న పరీక్షా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరంలేకుండా తాటిపర్తి జిల్లా పరిషత్ హై స్కూల్‌లోనే పరీక్షలు రాసేలా పదవ తరగతి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యు.కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పుట్టిన నవజాత శిశువులను శుభ్రం చేసేందుకు అవసరమైన వేడి నీటి కోసం గీజర్ సదుపాయం, అలాగే స్వచ్ఛమైన రక్షిత త్రాగునీరు అందించేందుకు 15 వేల రూపాయల సిఎస్ఆర్ నిధులతో గీజర్ వాటర్ ప్యూరిఫయర్ ఏర్పాటు చేశామన్నారు.

నూతనంగా మంజూరు చేసిన పనులపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పిఠాపురం పట్టణంలో గల ఇంటిగ్రేటెడ్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ బిల్డింగ్ తక్షణ మరమత్తులు చేపట్టి, హాస్టల్‌లో ఇన్వర్టర్, ఆర్ఓ ప్లాంట్ సదుపాయాలు ఏర్పాటు నిమిత్తం 23 లక్షల నిధులతో పనుల నిర్వహణకు శాంక్షన్ జారీ చేశామన్నారు. కోటి ముప్పై నాలుగు లక్షల అంచనా వ్యయంతో పిఠాపురం పట్టణంలోని దూడల సంత ఆధునీకరణ పనులకు టెండర్లు పిలవడం జరిగిందని,ఈ పనులు నవంబరు నెల ఆఖరులోగా ప్రారంభం కానున్నాయన్నారు. పిఠాపురం ప్రజల కోరిక మేరకు విశాఖపట్టణం వైపు వెళ్ళే బస్సులు పిఠాపురం బైపాస్‌లో ఆపేవిధంగాచర్యలుతీసుకోవడంజరిగిందన్నారు.

ప్రయాణికుల సౌకర్యం కోసం బైపాస్‌కు ఇరువైపుల బస్‌షెల్టర్ నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. మొగలి సూరీడు మంచి నీటి చెరువు ఆధునీకరణ పనులు పూర్తి చేసి, దాని చుట్టూ 820 మీటర్ల వాకింగ్ ట్రాక్ నిర్మించేందుకు 3,20,000రూపాయాలు సిఎస్ఆర్ నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. వన్నెపూడి గ్రామంలో శ్మశాన వాటికకు అప్రోచ్ రోడ్‌ను 28 లక్షలు సిఎస్ఆర్ నిధులతో నిర్మించడంజరుగుతుందన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన సూరంపేట వంతెన నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు 24లక్షలు రూపాయల సిఎస్ఆర్ నిధులు మంజూరుచేసి, పనులకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు.పట్టురైతులు తమసమస్యలపై ఉప ముఖ్యమంత్రికి విన్నవించగా, అనంతపురంలోని ఏపి స్టేట్ సెరికల్టర్ రిసెర్ట్ అండ్ డవలెంప్ మెంట్ ఇన్సిస్ట్యూట్ నుండి శాస్త్రవేత్తలను రప్పించి, సమస్యపై



అధ్యయనం చేయాలని కోరారు. దిగుబడులు రాక నష్టపోయిన చేబ్రోలు పట్టురైతులకు సెరికల్టర్‌శాఖ ద్వారా 11లక్షల తక్షణ పరిహారం పంపిణీ చేశారు. గత ప్రభుత్వం పట్టు రైతులకు బకాయిపెట్టిన ఇన్సెంటీవ్ మొత్తం 2.79కోట్లు చెల్లింపుపై ప్రభుత్వంతో చర్చిస్తామని తెలియజేశారు. ఫార్మా కంపెనీలు తమ వ్యర్థాలను శుద్ధిచేయకుండా సముద్రంలో వదిలిపెట్టడం వల్ల మత్స్య సంపద తరగిపోయి జీవనోపాధి కోల్పోతున్నామని ఉప్పాడ రైతులు ఉపముఖ్యమంత్రికి తమ సమస్య తెలియజేసారు. దీనిపై ఆయన స్పందిస్తూ సమస్యపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులు,జిల్లాఅధికారులు మత్సకార ప్రతినిధులు, పరిశ్రమల యాజమాన్యాలతో ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేసి పరిష్కారం సూచించాలని కోరారు. కెఎస్ఈ జడ్ కోసం సేకరించిన భూమిలో సుమారు 1200 ఎకరాలను తిరిగి రైతులకు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియ సత్వరం పూర్తి చేయాలని అరబిందో సంస్థ, జిల్లా అధికారులను కోరారు. అలాగే కెఎస్ఈజడ్ కోసం భూములు ఇచ్చిన రైతులకు తగిన పరిహారం, ఉపాది కల్పించాలని కోరారు.

అనంతరం ఉపముఖ్యమంత్రి పి.వెంకటాపురం సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థినులతో కలిసి భోజనం చేసి, వారితో ముచ్చటించారు.అలాగే పిఠాపురం మండలానికి సంబంధించి పిఠాపురం టిటిడి కళ్యాణ మండపంలోను, యు.కొత్తపల్లి మండలానికి సంబంధించి యు.కొత్తపల్లి పిహెచ్‌సిలోను అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ పర్యటనలలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా ఎస్.పి. విక్రాంత్ పాటిల్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోటసుధీర్,మాజీ ఎమ్మెల్యే ఎస్విఎస్ఎన్ వర్మ, కూటమి పార్టీల నేతలు మర్రెడ్డి శ్రీనివాస్, బుర్రా రాజు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పేదవారి సొంతింటి కల సాకారం చేసే దిశగా క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించాలి

– జెసి చిన్నరాముడు

**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** పేదవారి సొంతఇంటికల సాకారం చేసే క్రమంలో స్టేజ్ కన్వర్షన్‌తో పాటుగా, ఉపాధి హామీ పథకం ద్వారా ప్రయోజనం చేకూర్చే విధంగా క్షేత్ర స్థాయిలో విధులను నిర్వర్తించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్నరాముడు స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం హౌసింగ్, ఉపాధి హామీ, పిజిఆర్ఎస్,ఖరీఫ్ ధాన్యం సేకరణ తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డి ఆర్వో టి. శ్రీరామ చంద్ర మూర్తి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అందుకోసం నిర్దుష్ట కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాల్సి ఉంటుందన్నారు. రెండోవ దశ 100 రోజులు కార్యక్రమం లో భాగంగా 4875 ఇళ్ళ నిర్మాణం పూర్తి చెయ్యాల్సి ఉండగా 786 ఇళ్లను పూర్తిచేశారని, 1688 ఇళ్లు రూఫ్ లెవెల్‌లో,3187 రూఫ్ కంప్లీట్‌స్థాయిలోను ఉన్నాయని తెలిపారు. వాటిని తదుపరి స్థాయికి తీసుకుని వెళ్ళాల్సి ఉంటుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద 20,227 ఇళ్లకు 20225 మంజూరు చేయడం జరిగిందనీ తెలిపారు. 2019–2024 మధ్య మంజూరు చేసిన 1567 ఇళ్లలో 1287 పూర్తి కాగా, ఇంకా 284 పూర్తి చెయ్యాల్సి ఉందన్నారు. ఉపాధి హామీ పని దినాల లక్ష్యాలను నూరు శాతం సాధించాలని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు ఆదేశించారు. కొన్ని మండలాలు 120 శాతం సాధించగా, 70 నుంచి 80 శాతం మాత్రమే పూర్తి కావడం పై రంగంపేట, సీతానగరం, పెరవలి ఎంపిడిఓలని వివరణ కోరడం జరిగింది. జిల్లాలో 100 రోజుల పని దినాల లక్ష్యాలను 2389 కుటుంబాల లక్ష్యం కాగా 100 శాతం పూర్తి చెయ్యడం జరిగిందని అన్నారు. అదే స్పూర్తితో మిగిలిన లక్ష్యాలు పూర్తి చేసేందుకు చర్యలు




తీసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్ల నిర్మాణం కోసం 173 చేపట్టాల్సి ఉండగా ఒకటి పూర్తి 65 పురోగతి లో ఉన్నట్లు, ఇంకా 107 ప్రారంభించాల్సి ఉందన్నారు.మంగళవారం నాటికి అన్నీ పనులు ప్రారంభించాలన్నారు. పిజిఆర్ఎస్‌కి చెందిన 641 ప్రాసెస్ లో అండగా 6 రాష్ట్ర స్థాయి సగటులో పరిష్కారం చెయ్యడం జరుగలేదని తెలిపారు. అర్జీలు స్వీకరించిన 24గంటల్లో వాటిని పరిశీలన చెయ్యాలని స్పష్టం చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో 1227 ఎఫ్ టివోల కింద 8,636 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసినట్లు తెలిపారు. ఇందులో 1014 ఎఫ్‌టివోలకి 6,683 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ సొమ్ము ప్రాసెస్ చెయ్యగా 845 మంది రైతుల బ్యాంకు ఖాతాలకు రూ.15 కోట్ల 37లక్షలు చెల్లించినట్లు తెలిపారు. రీ సర్వే, గ్రామ సభలు నిర్వహణ తదితర అంశాలపై జెసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో టిఆర్వో టి శ్రీరామచంద్రమూర్తి, డిప్యూటీ కలెక్టర్/ జిల్లా హౌసింగ్ అధికారి కేవిల్ శివ జ్యోతి , డిఏఓ ఎస్ మాధవ రావు, జిల్లా మేనేజర్ పౌరసరఫరాలు టీరాధిక, డీఎస్ఓ కెవిఎస్ఎమ్ ప్రసాద్, డ్వామా పిడి ఏ. నాగమల్లేశ్వరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి బివి గిరి, డీఎల్ డివో పి. వీణా దేవి, తదిరులు పాల్గొన్నారు.

## నల్లజర్లలో 2.850 మెట్రిక్ టన్నుల బియ్యం పట్టివేత

– సీజ్ చేసిన రూ.1,29,000 ఖరీదైన పిడిఎస్ బియ్యం – లంక వెంకటకృష్ణపై "6 ఏ " కేసు నమోదు – డిఎస్‌వో ప్రసాద్

**నల్లజెర్ల, మేజర్‌న్యూస్:** ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే బియ్యాన్ని దారి మళ్లిస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌర సరఫరాల అధికారి కేవిఎస్ఎమ్ ప్రసాద్ హెచ్చరించారు. సోమవారం పౌర సరఫరాల అధికారులుఏఎస్‌వో ఎమ్.నాగంజనేయులు అధ్వర్యంలో నల్లజర్ల గ్రామంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌వో ప్రసాద్ వివరాలు తెలియచేస్తూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పిడిఎస్ బియ్యం అక్రమ నిలవ, తరలింపు చేసే వారిపై దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో నల్లజర్ల రైస్ మిల్లు పై దాడులు నిర్వహించగా శ్రీ రామచంద్ర రవమిల్లు పక్కన గల షెడ్డులో లక్షా ఇరవై తొమ్మిది వేల రూపాయల ఖరీదైన తే 2.850 మెట్రిక్ టన్నుల పిడిఎస్ రైస్ పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు లంక వెంకటకృష్ణపై కేసు నమోదు చేయడం జరిగిందనీ ప్రసాద్ తెలియ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేస్తున్న పీడిఎస్ బియ్యాన్ని అక్రమ మార్గాల్లో తరలించడం, నిలవ ఉంచడం చట్ట ప్రకారం నేరంగా పరిగణించడం జరుగుతుందనీ పేర్కొన్నారు. ఎక్కడైనా అక్రమంగా పిడిఎస్ బియ్యం సంబంధించి సమాచారం ఉంటే సంబంధిత మండల కేంద్రము ఫిర్యాదు చెయ్యాలని, అటువంటి వారి సమాచారం గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈదాడుల్లో పాల్గొన్న ఏఎస్‌వో ఎమ్.నాగంజనేయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రామచంద్రపురం పురపాలక సంఘం

ఆర్.ఒ.సి. నెం: 41/24-ఇ1 — తేది. 04.11.2024

**ఇ ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు**

రామచంద్రపురం పురపాలక సంఘం నందు 15వ ఆర్థిక సంఘం నిధులు 5 పనులు. పురపాలక సంఘ సాధారణ నిధులు నుండి 3 నెం.లు పనులు చేయుటకు గాను సుమారుగా రూ.55.64 లక్షల అంచనాలతో టెండర్లు పిలువబడినవి.

**షార్టు టెండర్ బిడ్ డౌన్‌లోడ్ :**
ప్రారంభ తేదీ : 05-11-2024 ఉదయం గం॥ 10.00 ల నుండి
ముగింపు తేదీ : 13-11-2024 సాయంత్రం గం॥ 3.00 వరకు

**సాధారణ టెండర్ బిడ్ డౌన్‌లోడ్ :**
ప్రారంభ తేదీ : 05-11-2024 ఉదయం గం॥ 10.00 ల నుండి
ముగింపు తేదీ : 20-11-2024 సాయంత్రం గం॥ 3.00 వరకు

మిగిలిన వివరములు http://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.

సం// వి.ఐ.పి.ఐ.నాయుడు,
కమీషనరు,
రామచంద్రపురం మున్సిపాలిటీ

సూర్య
తూర్పుగోదావరి
మంగళవారం,
5 నవంబర్ 2024


## పిజిఆర్ఎస్ - మీ కోసంలో ప్రజల నుంచి 12 అర్జీలను స్వీకరణ




**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన"పి జి ఆర్ ఎస్ – మీ కోసం"లో ప్రజల నుంచి 12 అర్జీలను స్వీకరించడం జరిగిందని మునిసిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ తెలియ చేశారు.సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో మునిసిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగర పాలక సంస్థ పరిధిలోప్రజలనుంచి స్వీకరించిన అర్జీలను నాణ్యతతో కూడిన విధంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. పారిశుద్ధ్య నిర్వహణా, మౌలిక సదుపాయాలు కల్పించడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అనుమతించవల సినదిగా అర్జీలో కోరారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ వినూత్న, ఎస్.ఈ జి. పాండురంగారావు, సిటీ ప్లానర్ జి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దివిలిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, దివిలి, చంద్రమాంపల్లి గ్రామాలలో సోమవారం టిడిపి గ్రామ కమిటి అధ్యక్షులు రేలంగి బుజ్జి ఆధ్వర్యంలో జడ్‌పిహైస్కూల్, అక్షర పబ్లిక్ స్కూల్ వద్ద ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రతీ గ్రాడ్యు యేట్‌కు ఎన్నికల ఫారాలు అందజేశారు. ఈ కార్యక్రమలో అక్షర పబ్లిక్ స్కూల్ అధినేత నూకలమంతి పద్మాకరరావు, ఐటిడిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ రేలంగి వెంకట్రావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతు మేలు కోరే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

**– నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కాపవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**

**– రైతు పండించిన పంటను కొనుగోలు చేసి సకాలంలో డబ్బులు చెల్లిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని తెలిపిన మంత్రి దుర్గేష్**

**నిడదవోలు/ రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని.. మనసా, వాచా, కర్మణ త్రికరణ శుద్ధిగా నమ్మి ప్రతి అడుగులోనూకూడారైతులకు మంచి చేసే దిశగా పనిచేస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.సోమవారంనిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కాపవరం గ్రామంలో మంత్రి కందుల దుర్గేష్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కూటమి నాయకులు మంత్రి దుర్గేష్ కు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 24 నుంచి 48 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామని తెలిపారు.. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తొలుత కొవ్వూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారని,అనంతరం తాను నిడదవోలు నియోజక వర్గంలో పలుచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించానని



వివరించారు.. ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన అభిప్రాయం ప్రకారం రైతుల నుంచి ధాన్యం సేకరించిన రెండు మూడు గంటల్లోనే వారి ఖాతాలో నగదు జమ అవుతుందని తెలపడం సంతోషాన్ని ఇచ్చింది అన్నారు.. ఆరుగాలం శ్రమించి, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని అన్నదాత పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే వారి ఖాతాల్లో సొమ్ము జమ చేస్తుండటం ప్రభుత్వ చిత్తశుద్ధికి తార్కాణం అన్నారు. కార్తీక మాసంలో కాపవరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.. యావత్ రైతాంగానికి ధాన్యం కొనుగోలు కేంద్రం ఉపయోగపడుతుం దన్నారు. తాను ఎన్నికల ప్రచారానికి వచ్చిన తొలి గ్రామం కాపవరమని, ఇక్కడి ప్రజల అభిమానం, ఆప్యాయత వెలకట్టలేనిదని మంత్రి పేర్కొన్నారు.. స్థానిక ప్రజలు గెలుపు పై తనకిచ్చిన ధైర్యం భరోసానిచ్చిందన్నారు.. ఆ ధైర్యమే తాను ఎమ్మెల్యేగా గెలవడానికి కారణమైందని, అనంతరం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలోని టీంలో మంత్రిగా అవ్వడానికి ఉపకరించిందని మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. గత ప్రభుత్వం రైతు భరోసా పేరుతో రైతులను నిలువునా ముంచిందన్నారు. ఈ నేపథ్యంలో రైతులకు ఇబ్బంది కలగకుండా స్థానికంగా రైతు సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రైతుల మేలు కోరేది కూటమి ప్రభుత్వమని మంత్రి అన్నారు. అన్నం పెట్టే రైతు బాగుండాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వం పాటిమతో రైతాంగాన్ని అన్ని విధాల కాపాడుతామన్నారు.. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ,రైతన్నల సమస్యలు పరిష్కరిస్తూ, అవాంతరాలు అధిగమిస్తూ రైతులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కాపవరం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సొంత కారును అంబులెన్స్‌గా ఏర్పాటు

**– మన్ననలు అందుకుంటున్న ఎమ్మెల్యే శిరీషదేవి భాస్కర్**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి విజయభాస్కర్ దంపతులు తమ నియోజకవర్గ ప్రజలపైన తమ ఔదార్యం చూపిస్తున్నారు. వారి సొంత నిధులతో నియోజకవర్గ ప్రజల కోసం తమ సొంత కారును అంబులెన్స్‌గా ఏర్పాటు చేసి ప్రజల చేత మన్ననలు పొందుతున్నారు. అత్యవసర వైద్య సేవలు, హఠాన్మరణం, ఆసుపత్రిలో మృతి చెందినవారి మృత దేహాలను తమ ఇళ్లకు తరలించేందుకు నియోజకవర్గ ప్రజల కోసం భర్త విజయభాస్కర్ సహకారంతో వాహనాన్ని ఏర్పాట్లు చేశారు. ఎటపాక మండలం నల్లకుంట పంచాయతీ, రాఘవపురం గ్రామానికి చెందిన సొందే కాంతమ్మ (45) కోమాలోకి వెళ్లి చికిత్స పొందుతూ కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఈ సమాచారాన్ని రాఘవపురానికి చెందిన కల్లూరి రామకృష్ణ ఎమ్మెల్యే పీఏ కి ఫోన్ చేసి తెలియపరిచారు. పీఏ ఎమ్మెల్యే శిరీష దేవి దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే తక్షణమే స్పందించి వారి సొంత అంబులెన్స్ ను కాకినాడకు పంపించి అక్కడ నుండి ఆదివారం మృతదేహాన్ని వారి స్వగ్రామం రాఘవపురంకు తరలించారు. నియోజకవర్గంలో తమ సొంత ఖర్చులతో అంబులెన్స్ ఏర్పాటు చేసి ఎమర్జెన్సీ సమయంలో సేవ చేస్తూ ప్రజల మనసులను గెలుచుకున్నారని టిడిపి నాయకుడు, కృష్ణవరం ఎస్ఎంసి చైర్మన్ దానే రాజు వ్యాఖ్యనించారు.

## జీడిమామిడి తోటలకు బీమా అమలు..



**ఏలేశ్వరం, మేజర్‌న్యూస్ :** ఏలేశ్వరం మండలం, కొండ తిమ్మాపురం గ్రామంలో జీడి మామిడి రైతులకు ప్రభుత్వం బీమా సదుపాయం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మండల ఉద్యా నశాఖ అధికారిణి శ్రీవల్లి తెలిపారు. సవరించిన వాతావరణ ఆధారిత బీమా పథకంలో భాగంగా రబీ సీజన్ కు సంబంధించి జీడిమామిడి పంటకు బీమా సదుపాయం కల్పించినట్లు ఆమె తెలిపారు. ఎకరాకు రూ.1,500 చొప్పున రైతులు నవంబరు 15 లోగా చెల్లించేం దుకు అవకాశం కల్పించారని ఆమె తెలిపారు. ఈ బీమా 2025 ఏప్రిల్ 30 వరకు చెల్లుబాటు అవుతుందన్నారు. ఇది మూడేళ్లకు పైబడిన తోటలకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా నోటిఫైడ్ ఏరియాలో సంభవించిన నష్టం తీవ్రత, ప్రభుత్వం ప్రకటించిన టర్మ్ షీట్లో ఉన్న వాతావరణ అంశానికి వ్యత్యాసం ఉన్నట్లయితే రైతులకు నష్టపరిహారం చెల్లిస్తారు అన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్లసంభవించిన నష్టాలను 72 గంటల లోపు ఇఫ్కోటోకియో వారి టోల్ ఫ్రీ నెంబర్కు తెలియజేయాలన్నారు. వివరాలకు రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలి. ఈ కార్యక్రమంలో మాజీ జ్యోతుల వీరాస్వామి, పెంటకోట శ్రీధర్, నూకతటి ఈశ్వర రావు, ప్రజా ప్రతినిధులు, జలజ పాల్గొన్నారు.

## మండలంలో శరవేగంగా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** మండలంలోని దూసరపాము గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగి ంది. సోమవారం దూసరపాము పంచాయతీకి చెందిన 80,81 బూత్‌లలో పార్టీ సభ్యత్వ నమోదుకార్యక్రమంచేసినట్లు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంఛార్జి, ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, దూసరపాము ఎంపీటీసీ నల్లా సత్తిబాబు,యూనిట్ ఇంఛార్జి, పార్టీ ఉపాధ్యక్షులు కనిగిరి శ్రీనివాస్,బూత్‌ఇంఛార్జికొశిరెడ్డి రామ కృష్ణ, జోకాపెద్దకాపు,డి.శివ,విల్లారామిరెడ్డి,తదితరులు ఉన్నారు.

## ఘనంగా కార్తీక పూజలు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** పిఠాపురం జగ్గయ్య చెరువులో ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక మరియు శ్రీరామాలయా ఆలయాలను భక్తులు కార్తిక సోమవారంసందర్భంగాదర్శించుకుని దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మైలవరపు జోగారావు మాట్లాడుతూ రామాలయ ప్రాంగణంలో దత్తాత్రేయ స్వామి, రామలక్ష్మణ సీతా సహితఆంజనేయస్వామి,మరియు గోపాలకృష్ణ స్వామి విగ్రహాలు ఉన్నాయని ప్రతినిత్యము పూజాది కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయన్నారు. కార్తీక మాసం సందర్భంగా ఆకాశ దీప పూజా కార్యక్రమాన్ని కూడా భక్తుల సహకారంతో నిర్వహిస్తున్నమని చెప్పారు. ఆలయ ప్రాంగణంలో ఔదంబర వృక్షం, రావి వృక్షం, ఉసిరి వృక్షం, మారేడు దళాల వృక్షం, వంటి పవిత్రమైన వృక్షాలు కలిగి ఉండడం వల్ల భక్తులకు అర్చన చేసుకోవడానికి ఎంతో వీలు ఉందన్నారు, ఆలయ కమిటీ భక్తి భావంతో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయడమే కాక ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో మైలవరపు శ్రీనివాసాచార్యులు, డాక్టర్ పరశురామ్, మద్వేష్, తుంగమణి, రమామణి, రఘోత్తమలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అర్హులైన అందరికీ ఉచితంగా ఉపకరణాలు అందిస్తాం



**– ఉపకరణముల గుర్తింపు శిబిరాన్ని ప్రారంభించిన వాసంశెట్టి సత్యం**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** దివ్యాంగులకు, వయోవృద్ధులకు సేవ చేసేందుకు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అలు పెరగని కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు, మంత్రి సుభాష్ తండ్రివాసంశెట్టి సత్యం తెలిపారు. సోమవారం రామచంద్రపురంలోని ఎన్.వి.ఆర్.ఫంక్షన్ హాల్‌లో విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ూూా×వీజూ సంస్థ సౌజన్యంతో జరిగిన దివ్యాంగులు, వయోవృద్ధులకు ఉచితంగా ఉపకరణములు పంపిణీ చేసేందుకు నిర్వహించిన గుర్తింపు శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు పట్ల మంత్రి సుభాష్ ఒక నిర్దిష్టమైన ప్రణాళిక కలిగి ఉన్నారని, అవసరమైన, అర్హులైన ప్రతి ఒక్కరికి సహాయం చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. నేటి సమాజంలో సాటి మనిషికి సహాయం చేయాలనే మనసు కలిగి ఉండటమే గొప్ప విషయమని, దివ్యాంగులకు, వృద్ధులకు సేవ చేసే అవకాశంరావడం అదృష్టంగా మంత్రి భావిస్తున్నరని అన్నారు ఆపదలో ఉన్నవారికి వ్యక్తిగతంగా,ఆర్థికంగా సహాయం అందించడం ఎంతో సంతృప్తినిస్తుందన్నారు. విభిన్న ప్రతిభావంతులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ శిబిరానికి హాజరైన దివ్యాంగులకు త్వరలోనే ఉపకరణములు పంపిణీ చేస్తామని చెప్పారు. ఉపకరణములు పంపిణీ చేసేందుకు ముందుకు వచ్చిన ూూా×వీజూ సంస్థ ప్రతినిధులు ఈడీపీ ప్రసన్న కుమార్, రశ్మీ రంజన్, రాజా బాబు తదితరులను అభినందించారు. ూూా×వీజూ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ గుర్తింపు శిబిరానికి సుమారు 400 మంది హాజరు కాగా 350 మంది వరకు అర్హులను గుర్తించామన్నారు. వీరికి త్వరలోనే ఉపకరణములు అందజేస్తామని తెలిపారు. ఈ శిబిరంలో మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి, వైస్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, ఎంపిపి అంబటి భవాని, ఎంపీడీవో కె.పద్మజ్యోతి, కూటమి నాయకులు పాల్గొని రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలకు మంత్రి సుభాష్ అందిస్తున్న సేవలను ప్రస్తుతించారు.ముఖ్యంగా వికలాంగులకు, నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మంత్రి సుభాష్ చేస్తున్న సేవలు ఆదర్శనీయమన్నారు. ఈ శిబిరంలో రామచంద్రపురం, మండపేట నియోజక వర్గాలకు చెందిన విభిన్న ప్రతిభావంతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ఘనంగా సత్యప్రమోదతీర్ధ ఆరాధన





రాజమండ్రి, మేజర్ న్యూస్ : ఉత్తరాది మఠం ఆధ్వర్యంలో స్థానిక మల్లిగ సత్రం ప్రాంగణంలో సత్యప్రమోదతీర్ధ స్వామీ ఆరాధనా మహోత్సవాలు మఠాధికారి సుధాపండితులు విజయసింహాచార్ పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించబడింది. తొలుత మఠప్రాంగణంలో వున్న సత్యాధీశ మరియు సత్యజ్ఞనతీర్థుల మూలబ్రందావనాలకు ప్రత్యేక పూజలు మరియు పుష్పాలంకరణ చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తిరుమల తిరుపతి దేవస్థాన దాస సాహిత్య ప్రాజెక్ట్ స్పెషలాఫీసర్ సుధాపండితులు పగడాల ఆనంద తీర్థాచార్ పాల్గోన్నారు. తొలుత సుధా పండితులు ఉత్తరాది మఠం మేనేజర్ విజయ సింహాచార్ స్వాగతోపన్యాసం చేస్తూ. సత్య ప్రమోదులతో పగడాల ఆనంద తీర్ధ చారులవారికి ఉన్న అనుబంధం గురించి వివరించారు. పగడాల ఆనంద తీర్ధ చార్ ప్రసంగిస్తూ ఎంతో మహిమాన్వితులు అయిన శ్రీసత్యప్రమోదతీర్ధ ఆరాధనలో పాల్గోనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. సత్య ప్రమోదులు వారి చిత్రపటానికి పుష్పాలంకరణ, గురువులకు పూజా కార్యక్రమాన్ని పగడాల ఆనంద తీర్ధ చార్ నిర్వహించారు. పగడాల ఆనంద తీర్ధ చార్‌ను ఆంధ్ర మధ్వసమాఖ్య తరఫున సమాఖ్య గౌరవ అధ్యక్షులు అంగర లక్ష్మీ నరసింహారావు పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాచూరి కళ్యాణి చక్రవర్తి, చట్టి హనుమంతరావు, కందాలం నరసింహారావు. సారంగి ఆదిత్య. పవన్, చిల్లరగీ వెంకట అనాజీరావు, న్యాపతి రవీందర్, అంగర రమణమూర్తి, కందాలం జయ రామారావు, జమ్మి రామారావు, కృష్ణద్వైయపాయనతోపాటు అధిక సంఖ్యలో గృహస్తులు పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. మఠ పునఃనిర్మాణ కమిటీ సభ్యులు కందాలం నరసింహారావు మాట్లాడుతూ మఠనిర్మాణ కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయని, మఠాధికారి సుధాపండితులు విజయసింహాచార్ ఆధ్వర్యంలో నిర్విరామంగా పనులు జరుగుతున్నాయని చెప్పారు. విరాళాలు యిచ్చేవారు ఆచార్ గారికి అందచేయాల్సిందిచా కోరారు. పుష్కరాల నాటికి పూర్తిచేయాలన్న లక్ష్యంతో మఠ పునఃనిర్మాణ కమిటీ సభ్యులు పనిచేస్తున్నారని చెప్పారు.

## నగరంలో సామాన్య, మధ్యతరగతి ప్రజలకు సొంత ఇంటి కల నెరవేర్చాలి

**– సిపిఎం నగర మహాసభ డిమాండ్**

**– నగర కన్వీనర్ గా పలివెల వీరబాబు సహా 8 మందితో నూతన కమిటీ ఏర్పాటు**




కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ నగరంలో సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని సిపిఎం నగర మహాసభ డిమాండ్ చేసింది. ఆదివారం జరిగిన సిపిఎం నగర మహాసభ త్రైవార్షిక విస్తృత సమావేశం అనంతరం జిల్లా నాయకుల పర్యవేక్షణలో సిపిఎం నూతన నగర కమిటీ ఏర్పడింది. పలివెల వీరబాబు పార్టీ నగర కన్వీనర్‌గా మరియు కె.సత్తిరాజు, మలకా వెంకటరమణ, దుంపల ప్రసాద్,కె.నాగజ్యోతి, నాగాబత్తుల సూర్యనారాయణ, ఎం.సూరిబాబు, సి.హెచ్. వేణు తదితరులు నగర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలివెల వీరబాబు ఒక ప్రకటన విడుదల చేస్తూ నగరంలో ప్రజా సమస్యలపై సిపిఎం తీర్మానాలను తెలియజేశారు.నగరంలో సొంత ఇల్లు లేక సామాన్య, మధ్య తరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ నేపథ్యంలో స్థలం ఉన్నవారికి ప్రభుత్వం 5లక్షలు రూపాయలు హౌసింగ్ లోన్ మంజూరు చేయాలని, ఉపాధికి ఇబ్బంది లేకుండా నగరాన్ని చేర్చి కాలనీలు నిర్మించాలన్నారు. కాకినాడ జగన్నాధపురం 3వ వంతెన మరియు అచ్యుతాపురం ఫ్లైఓవర్ నిర్మించి నగరంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలన్నారు. నగరంలో పాడైపోయిన ఇంటర్నల్ రోడ్లన్నీ పునర్నిర్మాణం చేయాలని, మెయిన్ డ్రైన్స్ పూడికలు ఎప్పటికప్పుడు తీయించి ముంపు నివారించాలన్నారు.ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి పడకల స్థాయిని 2500 పెంచి వైద్య సేవలు మెరుగుపరచాలని, నగరపాలక సంస్థ కార్యాలయ నిర్మాణము త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నగర విస్తరణ జరిగిన ప్రాంతాలలో మునిసిపల్ కార్పొరేషన్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. పిఆర్ ఒకేషనల్ కళాశాలకు భవనాలు నిర్మించాలని, నగరంలో అంగన్వాడీ సెంటర్లకు సొంత భవనాలు నిర్మించాలని, ఈఎస్ఐ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని కోరుతున్నామన్నారు. కాకినాడ పోర్ట్‌లో స్థానికులకు 75% ఉపాధి కల్పించాలని, మత్స్యవేటపై ఆధారపడినవారికి, ట్రాన్స్‌పోర్ట్, ముఠా కార్మికులు, షాపింగ్ మాల్స్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు, హాస్పిటల్స్‌లో పనిచేసే వారికి కనీస వేతనం 26,000 రూపాయలు అమలు చేయాలని, మున్సిపల్ కార్పొరేషన్, జిజిహెచ్, జె.ఎన్.టి.యు. కె.తదితర ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. జిజిహెచ్ లో అక్రమంగా తొలగించిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులను హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఐడియల్ కళాశాల, జిల్లా పరిషత్ సెంటర్, పద్మప్రియ సెంటర్, జగన్నాధపురం వంతెన తదితర ప్రాంతాల్లో బస్సు షెల్టర్లు నిర్మించాలని పలు తీర్మానాలు చేశామన్నారు. ఈనెల 8వ తేదీ నుండి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపోరు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని, నగర ప్రజలంతా సిపిఎం ను ఆదరించాలని వీరబాబు ప్రకటనలో కోరారు.

## పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు గాను ఓటు నమోదు కార్యక్రమం ఈనెల 6తో ముగియనున్నందున పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని బోట్ క్లబ్ వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు.బోటుక్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో పట్టభద్రులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ సూచనల మేరకు ఓటు నమోదు దరఖాస్తులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. స్థానికంగా ఆధార్ అడ్రస్ ఉండి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేస్తున్నవారు కూడా ఓటు హక్కు పొందడానికి అర్హులని అన్నారు. గతంలో ఓటు వేసినవారు కూడా మరల కొత్తగా నమోదు చేసుకోవాలని అన్నారు. డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీ, ఆధార్ జిరాక్స్, ఓటర్ ఐడి జిరాక్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో దరఖాస్తుకు జతచేసి ఎమ్మార్వో కార్యాలయంలో అందజేయాలని అడబాల తెలిపారు. అనంతరం ఓటు నమోదు దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ నాయుడు, పి.పార్థసారథి, వై.కృష్ణ, తేజ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వరస్వామివారి దేవస్థానంలో కార్తీక శోభ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా కాకినాడ రామారావు పేట నందు వెలిసిన శ్రీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయం నందు భక్తులు పోటెత్తారు . కార్తీక మాసం మొదటి సోమవారం నాడు శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామివారి దేవస్థానం రామారావుపేట నందు కార్తీక శోభ సంతరించుకుంది. ఆలయ ఈవో మరియు కూటమి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక మాస పూజా కార్యక్రమాలు ఘనంగా ఏర్పాట్లు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ కలక్కుండా స్వామివారి కృపకు పాత్రులు అవ్వాలని దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ సేవలను అందించే విధంగా చర్యలు



కొవ్వూరు, మేజర్ న్యూస్ : ప్రజల అవసరతలతో పాటు ఆదాయాన్ని అన్వేషిస్తూ ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ సేవలను అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కొవ్వూరు ఆర్టీసీ బస్టాండ్ నందు కొవ్వూరు నుండి విజయవాడ బస్ సర్వీసును ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొవ్వూరు నుండి విజయవాడ వెళ్లేందుకు ప్రజలు ప్రయాణ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రోడ్ కం రైల్వే బ్రిడ్జి మరమత్తులతో ఉండటం వలన బైపాస్ సర్వీసులను బ్రిడ్జి పైనుండి అనుమతించకపోవడంతో బైపాస్ బస్ సర్వీసులు గ్రామం బ్రిడ్జి మీదుగా వెళ్లడం వలన కొవ్వూరు పట్టణంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లి కొవ్వూరు నుండి విజయవాడకు కొత్త బస్సు సర్వీస్ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్వి సభ్జె కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ కొవ్వూరు ఆర్టీసీ డిపో మేనేజర్ వై.వి.వి.ఎన్ కుమార్, గ్యారేజ్ సూపర్వైజర్ సునయన,అసిస్టెంట్ సూపర్వైజర్ ఎస్ కే మౌలాలి బస్టాండ్ సిబ్బంది గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## "పిజిఆర్ఎస్ - మీ కోసం"లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలి



- ఆర్డీవో కృష్ణ నాయక్

**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారునికి పూర్తి స్థాయి న్యాయం చెయ్యాలని ఆర్డీఓ ఆర్. కృష్ణ నాయక్ డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పి జిఆర్ఎస్ – మీకోసం" వేదికలో వచ్చిన అర్జీలను డివిజన్ స్థాయి అధికారులతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పిజిఆర్ ఎస్ – మీ కోసం" ద్వారా ప్రజల నుంచి 9 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి అర్జీని నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించి దరఖాస్తుదానికి న్యాయం చేయాలని అధికారులకు సూచించారు.

## జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో కాకినాడ క్రీడాకారుడు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** జాతీయస్థాయి సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ టోర్నీకి కాకినాడ జిల్లా క్రీడాకారుడు ఎస్.ప్రేమ్‌నాథ్ ఎంపికయ్యారు. ఇటీవల గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్శిటీలో జరిగిన సంతోష్ ట్రోఫీ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలలో కాకినాడ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించిన ఎస్.ప్రేమ్ నాథ్ రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించి జాతీయస్థాయి పోటీలలో పాల్గొనేందుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి రాజేష్ రావూరి మాట్లాడుతూ కాకినాడ జిల్లా నుండి యువ క్రీడాకారుడు ప్రేమ్‌నాథ్ రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించడం ఆనందంగా ఉందన్నారు. ఈనెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు అనంతపురం ఆర్.డి.టి. క్రీడ మైదానంలో జరగనున్న జాతీయస్థాయి సీనియర్ మెన్ సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ పోటీలలో ప్రేమ్‌నాథ్ పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ మేరకు యువ క్రీడాకారుడు ప్రేమ్‌నాథ్ ను, జిల్లా ఫుట్‌బాల్ కోచ్ కోరుమిల్లి స్వామి శ్రీనివాస్‌ను రాష్ట్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కోటగిరి శ్రీధర్, కాకినాడ జిల్లా అధ్యక్షులు సంతోష్ రాపేటి, కాకినాడ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాస్ కుమార్ అభినందించారు.

# నన్నయ క్రాస్ కంట్రీ పోటీలలో క్రీడాకారుల ప్రతిభ

- పది కిలోమీటర్లు పరుగు పందాన్ని పూర్తిచేసిన మెన్ అండ్ ఉమెన్ క్రీడాకారులు
- క్రాస్ కంట్రీ పోటీలలో తణుకు క్రీడాకారుల హవా
- తణుకు గవర్నమెంట్ కాలేజ్ సురేష్‌కు, ఎస్.కె.ఎస్.డి. కాలేజ్ నాగ లక్ష్మీ దుర్గకు గోల్డ్ మెడల్స్
- ప్రతిభ కనపరచిన క్రీడాకారులను అభినందించిన వీసీ వై. శ్రీనివాసరావు

**రాజానగరం, మేజర్‌న్యూస్ :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఇంటర్ – కాలేజీయట్ క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్ కంప్ యూనివర్సిటీ టీమ్ సెలక్షన్స్ మెన్ అండ్ ఉమెన్ పోటీలను నిర్వహించారు. సోమవారం ఉదయం రాజానగరం నుండి కానవరం వెళ్ళి వచ్చే విధంగా 10 కిలోమీటర్లు మేర నిర్వహించిన ఈ పోటీలను స్పోర్ట్స్ బోర్డ్ ఇన్చార్జ్ సెక్రటరీ, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఉమ్మడి గోదావరి జిల్లాలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల నుండి మెన్ అండ్ ఉమెన్ రన్నర్స్ ఈ పోటీలలో చురుగ్గా పాల్గొన్నారు. పోటీల అనంతరం నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య వై. శ్రీనివాసరావు హాజరై క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. క్రాస్ కంట్రీ వంటి పోటీలు వివిధ గ్రామాల మధ్య నుండి నిర్వహించే పరుగు పందెం పోటీలు అని, గ్రామాల నుండి క్రీడాకారులు ఉత్సహంతో పరుగులు తీస్తే గ్రామాల్లోని యువతలో క్రీడా స్ఫూర్తి కలుగుతుందన్నారు. రాజానగరం నుండి కానవరం వెళ్ళి వచ్చే విధంగా



10 కిలోమీటర్లు మేర నిర్వహించిన ఈ క్రాస్ కంట్రీ పోటీలలో మెన్ అండ్ ఉమెన్ విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారని క్రీడాకారులందరిని అభినందించారు. మెన్ కేటగిరిలో 10 కిలోమీటర్ల పరుగును 36.50 నిమిషాలలో పూర్తి చేసిన ఎస్.సి.ఐ.ఎం. గవర్నమెంట్ కాలేజ్ తణుకు విద్యార్థి బి.సురేష్ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారని గోల్డ్ మెడల్ ను ప్రదానం చేసి అభినందించారు. ద్వితీయ స్థానంలో డి.ఎన్.ఆర్.కాలేజ్ భీమవరం విద్యార్థి ఎం.లీల గణేష్, తృతీయ స్థానంలో భీమడోలు ఎస్.వి.డిగ్రీ కాలేజ్ విద్యార్థి పి.సాయిరామ్ గెలిచి సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ ను సాధించారని తెలిపారు. ఉమెన్ కేటగిరిలో ఎస్.కె.ఎస్.డి. మహిళ కళాశాల తణుకు బి.నాగ లక్ష్మీ దుర్గ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారని గోల్డ్ మెడల్ ను ప్రదానం చేసి అభినందించారు. ద్వితీయ స్థానంలో రాజమండ్రి గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ విద్యార్థి వై. కౌశల్య, తృతీయ స్థానంలో కాకినాడ ఎ.ఎస్.డి. గవర్నమెంట్ కాలేజ్ విద్యార్థి ఎస్.శిరీష గెలిచి సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ ను సాధించారని అన్నారు. వీరితో పాటు మెన్ అండ్ ఉమెన్ కేటగిరిలో నాలుగు, ఐదు, ఆరు స్థానాలు సాధించిన క్రీడాకారులకు మెడల్స్ ను ప్రదానం చేసారు. ఈ పోటీల్లో ప్రతిభ కనపరిచిన ఆరుగురు మెన్ ఆరుగురు ఉమెన్ విద్యార్థులను యూనివర్సిటీ టీమ్ గా ఎంపిక చేసి మంగళూరు యూనివర్సిటీలో ఈ నెల 18 నుండి జరిగే ఆల్ ఇండియా క్రాస్ కంట్రీ పోటీలలో పాల్గొంటారని చెప్పారు. క్రీడాకారులు మరింత క్రీడాస్ఫూర్తితో ఆల్ ఇండియా పోటీలలో పాల్గొన్న యూనివర్సిటీకి, కాలేజీలకు, గోదావరి జిల్లాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మెన్ అండ్ ఉమెన్ ఓవరాల్ ఛాంపియన్షిప్ విన్నర్స్ గా రాజమండ్రి గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ వారు నిలిచారని ట్రోఫీలను అందజేసి అభినందించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ ఇంటర్ – కాలేజీయట్ క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్ కంప్ యూనివర్సిటీ టీమ్ సెలక్షన్స్ మెన్ అండ్ ఉమెన్ పోటీలను చక్కగా నిర్వహించిన ఫీజికల్ ఎడ్యుకేషన్ విభాగానికి, సహకరించిన రాజానగరం పోలీసు సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది మరియు జి.ఎస్.ఎల్. మెడికల్ కాలేజ్ బృందానికి అంబులెన్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ చైర్మన్, ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల, ఆర్గనైజింగ్ సెక్రటరీలు డా.ఎ.సత్యనారాయణ, డా.కె.బాలసత్యనారాయణ, అబ్జర్వర్ డా.జి.ప్రమీలారాణి, సెలక్షన్ కమిటీ మెంబర్స్ డా.బి.వి.నరసింహరాజు, పి.సునీతమ్మ, రాజానగరం ఎస్.ఐ. నాగార్జున మరియు యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి రెండవ రాకడ మహాసభలు

- రెవ.డా.జి.ఆర్.ఇమ్మానుయేలు రాజ్, శ్రీమతి జ్యోతిపుష్ప, పాస్టర్ జి.జాన్‌మోజెస్ దాస్



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** నవంబర్ 5,6,7 తేదీలలో బైబిల్ మిషన్, స్వర్ణదేవాలయం నందు రెండవ రాకడ మహాసభలు నిర్వహించుచున్నట్లు పెద్దాపురం పట్టణంలో స్థానిక స్వర్ణ దేవాలయం స్వస్థత శాలలో, స్థానిక లూథరన్ హైస్కూల్ గ్రౌండ్ నందు నవంబర్ 5,6,7లలో బైబిల్ మిషన్ స్వర్ణదేవా లయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు, రాత్రి 6 నుండి రెండవ రాకడ మహాసభలు నిర్వహించబ డునని, బైబిల్ మిషన్ జాయింట్ సెక్రటరీ రెవ.డా.జి.ఆర్. ఇమ్మానుయేల్ రాజ్, శ్రీమతి జ్యోతిపుష్ప, పాస్టర్ జి.జాన్‌మోజెస్ దాస్‌లు తెలిపారు.


వారు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఈమహాసభలకు వాక్యోపదేశకులుగా అపొ॥ రెవ.డా.పి.సజీవరావు అయ్యగారు (బైబిల్‌మిషన్ ప్రెసిడెంట్, అంతర్జాతీయ వర్తమానికులు), రెవ.డా.ఎ.దైవారావు అయ్యగారు (బైబిల్‌మిషన్ వైస్‌ప్రెసిడెంట్), రెవ.డా.వై.ఐ.డి.ఇమ్మానుయేలు అయ్యగారు (బైబిల్‌మిషన్ సెక్రటరీ)లు ముఖ్య అతిధులుగా పాల్గొంటారని తెలిపారు. రోగుల కొరకు స్వస్థత ప్రార్ధనలు చేయబడునని, అందరూ ఆహ్వానితులేనని, ఉచిత భోజన వసతి కలదని, బైబిల్ మిషన్ జాయింట్ సెక్రటరీ రెవ.డా.జి.ఆర్.ఇమ్మా నుయేల్ రాజ్, శ్రీమతి జ్యోతిపుష్ప, పాస్టర్ జి.జాన్‌మోజెస్‌దాస్‌లు తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ గౌరీ కేదరేశ్వరస్వామి ఆలయం నందు దర్శనానికి పోటెత్తిన భక్తులు



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ ఇంద్రపాలెంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ గౌరీ కేదరేశ్వరస్వామి ఆలయము నందు ఘనంగా కార్తీక మాసంలో మొదటి సోమవారం ఉదయం నుంచి స్వామీ వారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. చొల్లంగి శ్రీనివాస్‌రావు, ఫణి రాజకుమారి దంపతులు మరియు ప్రధాన అర్చకులు జంధ్యాల గణేష్ కుమార్ శర్మ, తనీష్ రవి వినవ్ ఆధ్వర్యంలో కార్తీకమాసపూజాకార్యక్రమంలో నిర్వహించబడు తున్నవి. ప్రధానఅర్చకులు మాట్లాడుతూ ఇంద్ర పాలెం వెంకటరమణ నగర్ కాకినాడ రూరల్‌లో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ గౌరీ కేదారేశ్వరస్వామి ఆలయ వ్యవస్థాపకులు పిల్లి అప్పారావు ధర్మకర్త ఆశీస్సులతో ఘనంగా కార్తీక మాసం రెండు నవంబర్ నుండి డిసెంబర్ 1ఆదివారం వరకు నెలరోజులు కార్యక్రమాలు జరుగుచున్నవని, ముఖ్యంగా 15నవంబరు శుక్రవారం కార్తీక పౌర్ణమి నాడు ఏడు గంటలకు జ్వాలాతోరణం వెలిగించడం జరుగునని అదేవిధంగా సాయంత్రం 6గంటలకు భక్తులచే విశేష దీపోత్సవంజరుగునని, భక్తులందరూ హాజరయ్యి స్వామివారి కృపకు పాత్రులు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ గౌరీ కేధరీశ్వరస్వామివారి ఆలయభక్తబృందం తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మారుమోగిన శైవ క్షేత్రాలు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని శైవ క్షేత్రాలు సోమవారం తెల్లవారుజామునుండే హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులతో కిటకిట లాడాయి. కార్తీకమాసంలో తొలి సోమవారం కావడం విశేషం. ఓం నమః శివాయ అనే పంచాక్షరి నామం జపిస్తూ భక్తులు స్వామి అమ్మవారులనుదర్శించుకున్నారు. ఆలయాల వద్ద తెల్లవారుజాము నుండి భక్తులు బారులు తీరారు. పురోహితులు అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందుచేశారు. రాజవొమ్మంగిలో శ్రీ రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొలువై ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, జడ్డంగి శ్రీ శ్రీ శ్రీభ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆలయం, కుంతీ దేవి వాక, చీకు ధార, తాళ్లపాలెం లో ఉన్న శివాలయం వద్ద భక్తులు వేకువజాము నుండి ఆ మహాదేవుని దర్శించుకున్నారు.

## మామిడాడ టు వాడపల్లి భక్తుల పాదయాత్ర



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా,పెదపూడి మండలం,గొల్లల మామిడాడ గ్రామంలోని శ్రీ ఉషా ఛాయా పద్మిని సమేత శ్రీ సూర్య భగవానుని దేవాలయం నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, వాడపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు గొల్లల మామిడాడకు చెందిన భక్తులు పాదయాత్ర చేసి వాడపల్లి ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. సుమారు 60 కిలోమీటర్లు దూరం పాదయాత్ర చేసి వాడపల్లి వెంకటేశ్వర స్వామికి కొబ్బరికాయ కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. గొల్లలమామిడాడ గ్రామానికి చెందిన చింతా వెంకట రామారెడ్డి (చినబాబు), ద్వారంపూడి సత్య భాస్కర్ రెడ్డి (మైనర్), కార్తీక్ రెడ్డి ముగ్గురు పాదయాత్రగా బయలుదేరి మార్గ మధ్యలోని, అనేక దేవాలయాలను దర్శించుకుంటూ, గోవింద నామస్మన్నతో వాడపల్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చిన్నబాబు మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి కాలినడకన వస్తానని గతంలో మొక్కుకున్నానని, ఆ మొక్కు చెల్లించుకునేందుకు కాలినడకన మామిడాడ నుండి వాడపల్లి వరకు కాలినడకన రావడం జరిగిందని, కాలినడకన వచ్చి వెంకటేశ్వర స్వామి దర్శించుకోవడం చాలా ఆనందాన్ని కలిగించిందని అన్నారు.

# ప్రత్యేక ఏజెన్సీ డిఎస్సీ ప్రకటించాలని ఆందోళన




- ఐటీడీఏ ముట్టడించిన ఆదివాసీ నిరుద్యోగులు
- జీవో 3 పునరుద్ధరించాలని డిమాండ్

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివాసీ యువతకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ రంపచోడవరంలో ఆదివాసీ విద్యార్థులు సోమవారం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. జీవో 3 పునరుద్ధరించి ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ప్రకటించాలని రంపచోడవరంలో ఆదివాసీ యువత నిరసన ప్రదర్శన, ధర్నా చేపట్టారు. సమస్య పరిష్కారం చేయకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని ఆదివాసీ నిరుద్యోగులు, ఆదివాసీ విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో చెప్పినట్లుగా జీవో 3 ను పునరుద్ధరించి, ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ప్రకటించి ఆదివాసి రిజర్వేషన్లను అమలు చేసి నిరుద్యోగులకు న్యాయం చేయకుంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఆదివాసీ నిరుద్యోగులు ఆదివాసి విద్యార్థి సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివాసీ నిరుద్యోగులు ఆధ్వర్యంలో రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయాన్ని ముట్టడించారు. రంపచోడవరం, చింతూరు ఐటీడీఏ లు పరిధిలోని ఏజెన్సీ 11 గిరిజన మండలాల నుండి వేలాది మంది ఆదివాసీ నిరుద్యోగులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని రంపచోడవరం మెయిన్ రోడ్‌లో పెద్ద ఎత్తున ర్యాలీ, మానవహారం చేపట్టి ఐటిడిఏ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. షెడ్యూల్డ్ ప్రాంతంలో ఆదివాసీలు కోసం ఉన్న చట్టాలను, హక్కులను అమలు చేయకుండా పాలకులు నీరుగార్చడమే కాకుండా మరోపక్క వారి ఉద్యోగ అవకాశాలు వారికి కాకుండా చేయడానికి చూస్తున్నాయని ఆరోపించారు. ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ ప్రకారం జిఒ–3 కు చట్టబద్ధత కల్పించి ప్రత్యేక డి.ఎస్సీ ప్రకటించాలని, ఏజెన్సీలో ఆదివాసీలకు న్యాయం జరగాలంటే మెగా డీఎస్సీ వద్దు ఏజెన్సీ డిఎస్సి ముద్దు అని ఆదివాసి నిరుద్యోగులు పెద్ద ఎత్తున నినాదాలు చేయడం జరిగింది. ఐటీడీఏ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న నిరుద్యోగులు వద్దకు ఐటీడీఏ పిఓ లేకపోవడంతో అందుబాటులో ఉన్న ఐటీడీఏ ఏపిఓ డిఎన్‌వి రమణ, సిఐ రవికుమార్ వచ్చి మాట్లాడడం జరిగింది. ఐటీడీఏ పీవో తో ఫోన్లో మాట్లాడి తమకు స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ఇక్కడి నుంచి కదలమని నిరుద్యోగులు చెప్పడంతో ఏపిఓ, సిఐ ఫోన్లో ఐటీడీఏ పిఓ తో మాట్లాడించి తక్షణమే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది. అనంతరం ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని, జీవో 3ను పునరుద్ధరించి, ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ప్రకటించే వరకు మరింత తీవ్రతరం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నాయకులు చందు, అశోక్, నవీన్, ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, ఆదివాసీ జేఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, డివిజన్ చైర్మన్ పందుల కామరాజు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు, సోడే మురళి, బంగారు వెంకటేశ్వర్లు, తీగల బాబురావు,వంతు బాల కృష్ణ,రంపచోడవరం జడ్పిటిసి పండ వెంకటలక్ష్మి, ఎంపీపీ బంధం శ్రీదేవి, పులి సంతోష్, శీలం శ్రీను, గణేష్, వినోద్, కె.రామన్న దొర, నరసన్న దొర, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# లిబరేషన్ ఆధ్వర్యంలో ఏలేరు రైతులు ఆందోళన..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేరు ప్రాజెక్టులో జేఅన్నవరం సమీపంలో నీరు చేరని భూములలో సాగు చేసుకుంటున్నా పేదల పొట్టలు కొట్టాలనుకుంటున్న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏలేశ్వరం తాసిల్దార్. పెద్దాపురం ఆర్డీవోల వైఖరికి నిరసనగా ఏలేశ్వరం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద. సిపిఎంఎల్ పార్టీ నాయక త్వంలో సోమవారం పేద రైతులుధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా కార్యనిర్వాహక కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు మాట్లాడుతూ ఏలేశ్వరం మండలం. జె అన్నవరంలో ఏలేరు మిగులు భూములలో సాగు చేసుకుంటున్నా. పేద రైతుల పొట్టలుకొట్టడాని. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఏలేశ్వరం మండల్ తాసి ల్దార్. పెద్దాపురం ఆర్డీవో జె అన్నవరం ఏలేరుప్రాజెక్టు. కు వచ్చి యాచరీ పద్ధతిలో ప్రాజెక్టులో చెరువులు తవ్వుటకు లీజులకు కార్పొరేట్ సంస్థలకు అప్పగించుటకు టూరిజం కొరకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఏలేరు ప్రాజెక్టుని బహుళ జాతి కంపెనీలకు అమ్మకం పెట్టాలనుకుంటే ముందు పేద ప్రజలకి సాగులో ఉన్న వారందరికీ భూమి చూపించి ఆ తర్వాత మీరు నిర్ణయం తీసుకుని ఏలేరుప్రాజెక్టు మిగులు భూములపై నిర్ణయాలు తీసుకోవాలని, కాని పక్షంలో సాగులో ఉన్న పేదల సాగులో భూములను తీసుకుంటే ఆత్మహత్యలకు ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించవలసి వస్తుంది అని హెచ్చరించారు. ఏలేశ్వరం మండలంలో. జేఅన్నవరం. వలస భూస్వామి మా జేటి ఆక్రమణలో ఉన్న భూమి సమస్య అలాగే ఉంది మరియు తిరుమాలి గ్రామ పేదలకు.భూదానం పట్టాలి ఇచ్చిన సమస్య 15 రోజులలో పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చి నెలరోజులు గడిచిన సమస్య పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆర్డర్ ప్రకారం. 37 మందికి. భూ పంపిణీ చేయమని సూచిస్తే మండల తహసిల్దార్ ,జిల్లా కలెక్టర్ నుండి ఆర్డర్ ఇవ్వాలని కాలయాపన చేస్తూ రోజులు గడుస్తున్నాయని తక్షణం ఈ సమస్యకు పరిష్కారం చూపించకపోతే ఉద్యమాన్ని తీవ్రతం చేస్తామని సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు హెచ్చరించారు.. అలాగే 18 వందల 70 ఎకరాల. విస్తీర్ణం గల ఏలేశ్వరం తిమ్మరాజు చెరువును.

ఆక్రమణలకు గురిచేసి అమ్మకాలు పెట్టించి చెరువులో చెరువులు తవ్వించి వ్యాపారం చేయించి రెవిన్యూ రికార్డులలో జిరాయితీలుగా మారిపోయిన తిమ్మరాజు చెరువు భూమినీ రికార్డులలో 700 ఎకరానికి చూపిస్తున్న వట్టిగడ్డ డివిజన్ అధికారులఇక మిగిలినది. ఏలేరు ప్రాజెక్టుపై బహుళ జాతి కంపెనీలు కన్ను వేస్తే అధికారులు సర్వేలు చేయటానికి పెద్దాపురం ఆర్డీవో వారు ఏలేశ్వరం తాసిల్దార్ ప్రాజెక్టులోకి వచ్చి పరిశీల చేసినట్లు. జే అన్నవరం సాగులో ఉన్న పేద ప్రజలు. రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కమిటీ నాయకులు గణేష్ అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏలేరు ముంపు బాధిత. పేదలు రైతులు. గిరిజన సంఘం నాయకులు రెడ్డి ఆనందపద్ పాల్ దళిత నాయకులు కోణాల సత్తిబాబు. వల్లి కొండలరావు. పాక లావ బాబు. కందుల క్రాంతి కుమార్. దొమ్మేటి లక్ష్మి పాకాల లక్ష్మి పల్లయ్య మిరప లక్ష్మి గుమ్మడి గోనాపు సాయి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వీఆర్వో వెంకట్రావుకు అభినందనలు



ఉద్యోగులకు అండగా ఉండాలన్న ఉద్యోగ సంఘ నేతలు

**కాకినాడ,మేజర్‌న్యూస్:** కాకినాడ జిల్లా నూతన డి.ఆర్.ఓ గా బాధ్యతలు స్వీకరించిన జె.వెంకటరావు ని సోమవారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలను ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల ఏ.పి.ఎన్.జి.జి.ఓ సంఘ అధ్యక్షులు గుద్దటిరామమోహనరావు,జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకట కృష్ణ,సహా అధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వర రావు, కాకినాడ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు సత్తిరాజు, రామకృష్ణ మరియు మహిళ విభాగం చైర్ పర్సన్ బి.సుజాతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి గోదావరి జిల్లాల ఎన్జీవోలు సంఘం అధ్యక్షుడు రామ్మోహన్ రావు మాట్లాడుతూ పాలనలో ఉద్యోగులకు అండగా నిలవాలని, కాకినాడ జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఉమ్మడి గోదావరి జిల్లాల ఎన్జీవో సంఘ కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ మాట్లాడుతూ కాకినాడ కమిషనర్ గా వెంకట్రావు ఎన్నికలు నిర్వహించిన తీరు కాకినాడ ప్రజలు ఎన్నటికీ మరువరు అన్నారు. కలెక్టర్ కార్యాలయ డిఆర్ఓగా మెరుగైన సేవలు అందించాలని అభినందనలు తెలిపారు.

## తహశీల్దార్‌గా రామకృష్ణ బాధ్యతలు స్వీకారం



**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** రంపచోడవరం మండలం నూతన తహశీల్దార్‌గా టి.రామకృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ గా రామకృష్ణ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రంపచోడ వరం మండలంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు పరిష్కరించేం దుకుచర్యలుతీసుకోవడం జరుగుతుంద న్నారు. మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరి ంచడం జరుగుతుందన్నారు. తహశీల్దార్ రామకృష్ణ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ, శివ సీనియర్ అసిస్టెంట్ జిలానీ,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నిర్మల,కార్యాలయ సిబ్బంది,వీఆర్వోలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.

## జగన్మోహిని కేశవ స్వామి అన్నదాన పథకానికి విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి అన్నదాన పథకానికి సోమవారం విశాఖపట్నంకు చెందిన వేగిరాజు కాశీ విశ్వనాథరాజు, శ్రీదేవి దంపతులు రూ.10 వేలు; తణుకు కు చెందిన కొడవలి హైమావతి శేషావతారం జ్ఞాపకార్థం రూ.10,116లు విరాళంగా అందించారు. దాతలకు ఆశీర్వచనం చేయించి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. దాతలకు ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి స్వామివారి చిత్రపటం అందించారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- పిఓ కట్ట సింహాచలం



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** విద్యార్థులు కష్టంగా ఉన్నా ఇష్టంతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రంపచోడవరం ఐటీడీఏ పి ఓ కట్ట సింహాచలం అన్నారు. సోమవారం మండల కేంద్రమైన రాజవొమ్మంగి లో ఉన్న ఏకలవ్య మోడల్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మెనూ,విద్యార్థులు పఠనా సామర్థ్యత ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. రూ 16 కోట్లు వ్యయంతో పాఠశాలలో నూతనంగా నిర్మించిన డార్మెటరీ, టీచింగ్, నాన్ టీచింగ్ భవనాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా కొత్త భవనాలను ఉపయోగించాలని ప్రిన్సిపల్ ని ఆదేశించారు. ప్రిన్సిపాల్ కృష్ణారావు, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

# సూర్య వార్తకు స్పందన


అన్నప్రసాద వితరణలో నిర్లక్ష్యం
- ఆవేదన వ్యక్తం చేస్తున్న భక్తులు

**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో సోమవారం నేటి దినపత్రిక సూర్య పేపర్లో వార్తకు స్పందించిన అన్నవరం దేవస్థానం అధికారులు అన్నవరం కొండపైన రామాలయం ఎదురుగా ఉన్న సెక్యులర్ మండపం వద్ద పులిహోర, దద్దోజనం భక్తులకు వితరణ చేశారు. సోమవారం పులిహోర, దద్దోజనం స్వామివారి సన్నిధికి వచ్చిన భక్తులు అందరు స్వీకరించారు.